బుధవారం, తెలంగాణ
19 నవంబర్ 2025

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## మత్తు పదార్థాల నిర్మూలనలో.. విద్యార్థులు, యువతదే కీలకపాత్ర

**సీఐ లోడిగ రవీందర్**





**గుండాల, నవంబర్18 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మంగళవారం నషా ముక్తా భారత్ అభియాన్ ఐదేళ్ల పూర్తి సందర్భంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా గుండాల మండల కేంద్రంలో ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీఐ లోడిగ రవీందర్ మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి, ముఖ్యంగా ప్రతి పోలీసు, యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారం అవుతుందని ఈ అలవాటు వ్యసనంగా మరి వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాదు కుటుంబం, సమాజం మొత్తాన్ని దెబ్బతీస్తుందని యువత భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. పోలీస్ విభాగం మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో కఠిన చర్యలు తీసుకుంటుందని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిలో అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, రవాణా చేస్తున్న, అమ్మిన అట్టి వ్యక్తుల సమాచారం లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రతి పోలీసు, యువత సైబర్ వారియర్ గా పనిచేస్తున్నారు అని ఇకనుండి యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కొరకు ప్రజలంతా పాటుపడాలని కోరారు. మాదకద్రవ్యాల నివారణలో పోలీసు-ప్రజా భాగస్వామ్యం కీలకమని సి ఐ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ నారాయణ నాయక్,వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సాధన సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాలు




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) :** అంతర్జాతీయ బాలోత్సవాల సందర్భంగా సాధన సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్ గుర్బాబాది ప్రభుత్వ పాఠశాలలో అక్సెస్ టూ జస్టిస్ ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాధన సంస్థ నగర కోఆర్డినేటర్ మధుసూదన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల కార్మికులు లేని, బాల్యవివాహాలు లేని, బాలల అక్రమ రవాణా లేని నిజామాబాద్ జిల్లాగా రాష్ట్రంగా దేశంగా రూపుదిద్దుదామన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సాధన సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వేరోస్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**జిల్లా అధ్యక్షుడిగా తగరం శ్రీకాంత్**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 18: (నినాదం):** స్వేరోస్ నెట్వర్క్ పునర్నిర్మాణం లో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో బ్యూట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ దుర్గయ్య , రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య , రాష్ట్ర కమిటీ, ఖమ్మం జిల్లా సీనియర్ స్వేరోలు, ఖమ్మం జిల్లా ఇంచార్జి కృష్ణప్రసాద్ సూచ నలతో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షుడి గా తగరం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గా ఇనపనూరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎక్కిరా ల చలపతి, ఉమా, కోశాధి కారిగా శ్రీశైలం, అధికార ప్రతినిధి గా వెంకట్రావు, జిల్లా కార్యనిర్వాహక సభ్యులుగా స్వర్ణ, రమణయ్య, సుధా, పవిత్ర, వెంకటేష్, గామయ్య, గోపీచంద్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అక్రమంగా మొరం తవ్వుతున్న జేసీబీ పట్టివేత



**మల్లాపూర్, నవంబర్ 18 (నినాదం) :** ఎలాంటి అనుమతులు లేకుండా మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామంలో అక్రమంగా మొరం తవ్వుతున్న జేసిబిని మంగళవారం రెవెన్యూ అధికారులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు.అక్రమంగా మొరం రవాణా చేసిన వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం రవాణా చేస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రణాళికాబద్ధ సన్నద్ధతతో మెరుగైన ఫలితాలు...

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రాక్టీస్ పరీక్షలు అధికంగా రాయడం వల్ల ఒత్తిడి దూరం**





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం):** పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా సన్నద్ధమైతే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.వైరా మండలం రెబ్బవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి గదిలో విద్యార్థు లతో బోర్డు పరీక్షలకు ఎలా సంసిద్ధం అవుతున్నారు అని అడిగి, ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు సులభంగా రాసేందుకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా చేయవలసిన కార్యచరణ పై అవగాహన కల్పించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవరెస్ట్ శిఖరం అధిరోహించే వీరులు సైతం చిన్న, చిన్న లక్ష్యాలను పెట్టుకుం టూ, వాటిని సాధించడం ద్వారా తుది లక్ష్యం చేరుకుంటారని, అదే విధంగా 10వ తరగతి విద్యార్థులు ఉన్న సమయం ప్రణాళిక ప్రకారం వినియోగించుకుంటే పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించగలు గుతారని అన్నారు.పరీక్షల పట్ల ఎటువంటి ఒత్తిడి అవసరం లేదని, ప్రతి రోజు కొంత సమయం వాకింగ్, జాగింగ్ వంటి ఫిజికల్ యాక్టివిటీ చేయాలని అన్నారు. నిద్రాహారాలు మానేసి చదువు కోవాల్సిన అవస రం లేదని, ప్రతిరోజు కనీసం 7 నుంచి 8 గంటల పాటు బాగా నిద్ర పోవాలని, విద్యార్థులు మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, బయట జంక్ ఫుడ్ ఎట్టి పరిస్థితుల్లోతీసుకోవద్దని కలెక్టర్ సూచించారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే ఎంత శ్రద్ధగా చదువుతు న్నా మనేది చాలా ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవి శ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సుల భంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికం టే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు.పెద్ద క్రీడాకారులు క్రీడా పోటీ రోజు మాత్రమే కాకుండా ముందు రోజులలో ఎలా ప్రాక్టీస్ చేస్తారో, విద్యార్థులు కూడా మెయిన్ పరీక్షలకు ముందు వీలైనంత మేరకు ప్రాక్టీస్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఏదో ఒక సబ్జెక్టు నుండి 4 నుంచి 5 పాఠ్యాంశాలకు సంబం ధించిన పరీక్ష రాయాలని కలెక్టర్ సూచించారు. మనం ఏ సబ్జెక్టులో బలహీనంగా ఉన్నామో గమనించి, ఆ సబ్జెక్టులో మెరుగైన మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయుల సహకారంతో ప్రణాళిక బద్ధంగా ప్రిపేర్ కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీవో దీక్షా రైనా, వైరా తహసీల్దారు శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్, టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇది ముమ్మాటికీ బూటకపు ఎన్‌కౌంటరే



- ఏక పక్షంగా కాల్చి చంపారు
- కేంద్రం నరహత్యలకు పాల్పడుతోంది
- ఈ ఎన్‌కౌంటర్లపై న్యాయవిచారణ జరపాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్18(నినాదం):** మావోయిస్టు కేంద్రమిటీ సభ్యుడు మాడవి హిడ్మాతో పాటు మరో ఐదుగురిది ముమ్మాటికీ బూటకపు ఎన్ కౌంటరే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్ కౌంటర్ల పేరుతో నరహత్యలకు పాల్పడుతోందని ఆవేదనవ్యక్తం చేశారు. అసలు ఎన్ కౌంటర్ అంటే ఇరు పక్షాలు ఎదురెదురుగా కాల్చుకునేది అని,కానీ ప్రస్తుతం హిడ్మా ఎన్ కౌంటర్ చూస్తుంటే వారిని పట్టుకుని తెచ్చి కాల్చి చంపినట్లుగా ఉందన, దానికి కట్టుకథ అల్లి ఎన్ కౌంటర్ అనే అందమైన పేరు పెడుతున్నారని మండిపడ్డారు. శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పటికీ పంతం పట్టి మరీ కాల్చి చంపుతున్నారని, 2026 మార్చి నెలాఖరు నాటికి మావోయిజాన్ని లేకుండా చేస్తామని చెప్పిన మోడిషాలు వారి చెప్పిన మాటకు సార్థకత చేకూరేలా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్ కౌంటర్ పాటు ఇప్పటి వరకు చోటు చేసుకున్న వలు ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించి న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా చేయాలని డిమాండ్ చేశారు. బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టించడం సరైంది కాదని, ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే మంచిదే కాదనీ, ఏకపక్షంగా వ్యవహరిస్తూ కనీస అవకాశం ఇవ్వకుండా చేయడం మంచివద్ధతి కాదన్నారు. దేశంలో బిజేపి అరాచక పాలన సాగిస్తోంది, గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మొట్టికాయ వేశారని, బిహార్ ఎన్నికల్లో ఓట్ల గల్లంతుకు పాల్పడటంతో పాటు అయినవారి ఓట్లను కలుపుకుని విజయ సాధించినట్లు చెప్పుకుంటున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని, ఇది జంగిల్ రాజ్ పరిపాలనలా ఉందని యద్దేవా చేశారు. ఇప్పటికైనా బూటకపు ఎన్ కౌంటర్లు, మత గర్షణలకు, మతాలు, కులాల పేరుతో విభజనలకు స్వస్తి వలికి దేశంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి శ్రీనివాస్, జి వీరస్వామి, చంద్ర నరేంద్ర, వంట్టికొండ మల్లికార్జునరావు, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, వంగా వెంకట్, రత్నకుమారి, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## శతవసంతోత్సవాలను జయప్రదం చేద్దాం

- ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేపట్టాలి
- 21న భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర ప్రచార జాతాలు
- యువతను చైతన్యవంతం చేసేవిధంగా జనసేవాదళ్ క్యాంపులు నిర్వహించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం, నవంబర్18(నినాదం):** ప్రజలభాగస్వామ్యంతో సిపిఐ శతవసంతోత్సవాలను, డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మంగళవారం జరిగిన కొత్తగూడెం టౌన్, సుజాతనగర్, జూలూరుపాడు, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలోని జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, ముఖ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సిపిఐ వంద సంవత్సారాలు పూర్తి చేసుకుంటున్న సందర్గంగా జాతీయ స్థాయి ముగింపు వేడుకలు, బహిరంగ సభ ఖమ్మం నగరం వేడుకవుతోందని, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు జిల్లా నుంచి లక్ష మందిని తరలించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వందేళ్లుగా పేద, బడుగు, బహీన వర్గాలకు, రైతులకు, కార్మికవర్గానికి సిపిఐ అందిస్తున్న సేవలు, ప్రజా పోరాటాలను ప్రజలకు వివరించేవిధంగా ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఖమ్మం నగరంలో ఐదు లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు, 40దేశాలకు చెందిన కమ్యూనిస్టు ప్రతినిధులు పాల్గొంటున్నారని సాబీర్ పాషా తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్లో ప్రారంభమైన రెండు రాష్ట్ర ప్రచార జాతాలు ఈ నెల 21న జిల్లాలో ప్రవేశిస్తాయని, జిల్లాలోని పలు మండలాల్లో ఈ ప్రచారజాతాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభ సందర్భంగా జిల్లా వ్యాపితంగా పది కేంద్రాల్లో జనసేవాదళ్ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామని, మూడు వేల మంది యువకులను జనసేవాదళంగా సిద్ధంచేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్రకుమార్, గనిగళ్ల వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, భూక్యా దస్రు, ఎస్ కె ఫహీమ్, మండల కార్యదర్శులు గుండెపిన్ని వెంకటేశ్వర్ రావు, దీటి లక్ష్మీపతి, కొమారి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సీపీని కలిసిన ఐఎంఏ కార్యవర్గం



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతనంగా ఎంపికైన కార్యవర్గం నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్యను మర్యాదపూర్వకంగా కలిసారు. ఐఎంఏ అధ్యక్షులు డా.విశాల్ ఆకుల ఆధ్వర్యంలో కొత్త కార్యవర్గం మంగళవారం పోలీసు కమిషనర్ కార్యాలయంలో కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, ప్రజాఆరోగ్యం విషయంలో ఐఎంఏ, పోలీసు శాఖ పని చేయాలని నిర్ణయించారు. ఐఎంఏ నూతనంగా రూపొందించిన వేర్ హెల్మెట్ సేవ్ ఏ లైఫ్ అనే టీషర్టులను సీపీ ఆవిష్కరించారు. సీపీని కలిసిన వారిలో ఐఎంఏ సభ్యులు డా.జీవన్ రావు, డా.వినోద్ కుమార్ గుప్త, డా.రమణేశ్వర్ ఉన్నారు.

## డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఆరుగురికి జైలు

**14 మందికి భారీ జరిమానా**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) :** మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురికి జైలు శిక్ష విధంగా 14 మందికి భారీ జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ పబ్బ ప్రసాద్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ట్రాఫిక్ సిఐ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జాన్ ఎదుట హాజరుపరచగా 14 మందికి ఒకరికి 10 వేల చొప్పున మొత్తం రూ.1,41,000 జరిమానా విధించగా, రమేష్, షేక్ సల్మాన్ ,కుమ్మరపల్లి సాయికుమార్, నర్మల రాములు, మల్కాజి అనిల్, శంకర్ చౌహాన్ లకు వారం రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు సిఐ ప్రసాద్ తెలిపారు.

## ఫీజుల కోసం వేధిస్తున్న ప్రైవేట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

**టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిఐఈవో అధికారికి వినతి**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) :** ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో ఫీజులు చెల్లిస్తేనే పరీక్ష ఫీజులు తీసుకుంటున్నారని అలాంటి కాలేజీలపై చర్యలు తీసుకోవాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి వినతి పత్రం అందజేశారు. కాలేజీ ఫీజులు కట్టడానికి హాల్ టికెట్ వచ్చే వరకు గడువు ఇవ్వాలని, ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నారని అన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. అలాంటి కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అబ్బాస్, పలాటి రాజేష్, షేక్ ఫైజాన్ పాల్గొన్నారు.

## నేడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**కల్వకుర్తి, నవంబర్ 18 (నినాదం):** కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి, చారకొండ మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి రెండు మండలాల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు కల్వకుర్తిలో ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం

**కల్వకుర్తి, నవంబర్ 18 (నినాదం) :** జిల్లా అంధత్వ నివారణ సంస్థ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్, లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి, రాం రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి, ఎనుగొండ వారి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించబడును. కంటి శుక్లములు ఉన్నవారు, ఈ శిబిరమునకు విచ్చేసి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించుకోగలరు. ఆపరేషన్ కు వచ్చే వారు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఓటర్ కార్డ్ జిరాక్స్ కాపీ తో పాటు బిపి, షుగర్ పరీక్షలు చేసుకొని రిపోర్టు తీసుకొని రావాలని తెలిపారు. వివరాలకు లయన్ బావండ్ల వెంకటేష్ ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ 9440847599, లయన్ వి.వెంకటస్వామి, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ 9440486079 లను సంప్రదించాలని లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీధర్, లయన్స్ క్లబ్ ఆమనగల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బుధవారం, తెలంగాణ
19 నవంబర్ 2025
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## మేరా యువ భారత్ ఇందూరు ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) :** ఏక్ భారత్ – ఆత్మనిర్భర్ భారత్ " సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా మేరా యువ భారత్ ఇందూరు ఆధ్వర్యంలో వర్ని చౌరస్తా నుండి పాత కలెక్టరేట్ వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు మనం దేశ నిర్మాణ శిల్పి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సంవత్సర వ్యాప్తంగా వారి 150వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని, వర్ని చౌరస్తా నుండి పాత కలెక్టరేట్ వరకు నిర్వహిస్తున్న ఈ మహా ర్యాలీ కోసం ఒకచోట చేరడం ఎంతో గర్వకారణం అన్నారు. సర్దార్ పటేల్ మన స్వాతంత్ర్య పోరాటంలోనే కాదు, స్వతంత్ర భారత నిర్మాణంలోనూ ఆయన ఎంతో గొప్ప పాత్ర పోషించిన మహానుభావుడు అని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 562 సంస్థానాలను ఒక్క తాటిపైకి తెచ్చి, భారతదేశాన్ని ఏకీకృతంగా నిర్మించడం ఆయన చేసిన అపూర్వ సాహసం. అందుకే ఆయనను భారత ఐక్యతకు ప్రతీకగా ప్రపంచం గుర్తిస్తుందని అన్నారు. మన యువత ఈ మహనీయుని ఆలోచనలను, ప్రేరణను తమ జీవితంలో కలుపుకోవాలి. ఆయన చూపిన ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తి ఈరోజు మనందరికీ అత్యంత అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి,మేరా యువ భారత్ జిల్లా అధికారి షైలా బెలాల్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవిబాబు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ , పోతంకర్ లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు, విద్యార్థులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం) :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఒకటో టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు. ఈనెల 15న నగరంలోని సాయిరెడ్డి పెట్రోల్ పంప్ వద్ద పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. కోటగల్లికి చెందిన గుడెపు సంతోష్ మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డాడు. అతనికి కౌన్సిలింగ్ నిర్వహించి మంగళవారం స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం జైలుకు తరలించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని, మొదటిసారి తాగి బండి నడిపితే రూ.10 వేల జరిమానా లేదా జైలు శిక్ష, రెండొవసారి రూ.15 వేల జరిమానా, జైలు శిక్ష లాంటి శిక్షలు ఉన్నందున ఎవరు కూడా మందు తాగి వాహనాలు నడుపవద్దని సూచించారు.

## లౌకిక శక్తులు ఏకంకావాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశపద్మ





**వికారాబాద్, నవంబర్ 18(నినాదం ):** పెట్టు బడిదారుల నాయకత్వంలో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం గద్దె దించడానికి దేశంలోని లౌకిక ప్రజాస్వామిక శక్తులు ఏకం కావాలని సి పి ఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశపద్మ అన్నారు. సి పి ఐ వంద సంవత్సరాలు నిండిన సందర్భంగా పార్టీ చేపట్టి బస్సు యాత్రను మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్ టీ ఆర్ కూడలి వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో విద్యావ్యవస్థను వృద్ధి చేయాల్సిన స్థానిక నాయకులు ఇక్కడ ఏర్పాటు చేయనున్న విద్యా సంస్థలను తరలించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సరైన విద్యా సంస్థలు లేక విద్యార్థులు పట్టణాలకు వెళ్ళి చదువుకోవాల్సిన దుస్థితి ఉండగా ఏర్పాటు కావాల్సిన సంస్థలను తరలించడంలో అంత్యార్యమేమిటో భోధపడటం లేదన్నారు. ఇప్పటికే జే ఏ సి నిరసనలు చేస్తూ నిన్నదిస్తున్నా కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. జిల్లాలోని పూడూర్ మండలంలో ని దామగుండంలో పచ్చని చెట్లను నరికి వేస్తూ నేవి రాడర్ ఏర్పాటు చేయడం ఇక్కడి ప్రజలకు అనవసరమైన చర్యని అన్నారు. సముద్రం ఉన్న ప్రాంతాన్ని వదిలేసి ఇక్కడ పచ్చదనంలో విరాజిల్లుతున్న వనసంపదను కోళ్లగొట్టడం శో చనీయమన్నారు. ప్రతి సమస్యపై నిన్నదించే సి పి ఐ పార్టీ సదా ప్రజాపక్షాన నిలబడి కలబడటం వెన్నతో పెట్టిన విద్యని ఆమె ఆమె అన్నారు. పార్టీ వంద వసంతాల సందర్భంగా ఈ నెల 26 ఖమ్మంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. నాటి స్వాత్రంత్ర పోరాటం మొదలుకొని నేటి ప్రజా అవసరాల వరకు విరోచిత పోరాటం చేసిన ఘనత పార్టీకి దక్కిందని అన్నారు. పిడిత తాడిత ప్రజలకు అండగా ప్రశ్నించే గొంతుకగా నిత్యం పారాహుషార్ గా ఉండే ప్రతి కార్యకర్త పార్టీలో ఉండటం విశేషమని అన్నారు. వెనుదిరుగని నాయకత్వలక్షణాలు నిరంకుష పాలకుల వెన్నులో వనుకు పుట్టించే చాతుర్యం పార్టీ నాయకాగణానికి ఉందని ఆమె అన్నారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ పార్టీ ఉండి ప్రజా సమస్యలపై నీలదీసే సత్తువ ఉన్న నాయకత్వం పార్టీ స్వాంతమని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇందూర్ పాటి గోపాల్ రెడ్డి, అనంతయ్యా, వెంకటయ్యా, బీరప్ప, చంద్రయ్యా, తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా నాయీ బ్రాహ్మణుల వనసమారాధన...

### మామిడితోటలో చిన్నారులు, మహిళలు, యువత ఆట పాటలతో

### రోజంతా ఉల్లాసం, ఉత్సాహం

### విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో ఈ ఐక్యతను చాటాలి

### రిటైర్డ్ డీజీపీ పూర్ణ చందర్ రావు..

### నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్....







**ఖమ్మం ప్రతినిధి,నవంబర్ 18 :(నినాదం):** నాయి బ్రాహ్మణుల వనసమారా ధన కోలాహలంగా జరిగింది. ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడితోటలో 'ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక' ఆధ్వర్యంలో మంగళ వారం నాడు నాయి బ్రాహ్మణులు వనసమారాధన వేడుకలను భక్తిశ్ర ద్ధలతో నిర్వహించారు. నాయి బ్రాహ్మణ వనసమారాధన కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా రిటైర్డ్ డిజిపి పూర్ణ చందర్ రావు, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దుగ్యాలా అశోక్, బీసీ జేఏసీ నాయకులు దేవరకొండ సైదులు, ఆలిండియా బీసీ స్టూడెంట్ ఫెడరే షన్ యూనివర్సిటీ చైర్మన్ గౌడ కిరణ్ కుమార్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి నాయి బ్రాహ్మ ణులు 5 వేల మందికి పైగా రావ డం ఐకమత్యానికి నిదర్శనమ న్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ ఒక కుటుంబంగా ఒకే వైదికపైకి తీసుకురావడం గొప్ప అనుభూతి నిచ్చిందన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాల న్నారు. పిల్లలు, మహిళలు, యువ త పాటలు, ఆటలు, కేరింతలతో సరదాగా గడిపే ఈ మధుర క్షణా లు తమ తరాల వారసులకు శాశ్వతంగా గుర్తుండాలన్నారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణులు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, సేవా రంగాల్లో ఐకమత్యంతో ముందుకు నడవాలని పిలుపు నిచ్చారు. అనాదిగా కులవృత్తితో సమాజ సేవా కార్యక్రమాల్లో ఉంటున్నప్పటికీ అవకాశం ఉన్నం త వరకు రాజకీయ నాయకులుగా, పాలకులుగా ఎదిగినప్పుడే నాయి బ్రాహ్మణ సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ వనస మారాధనలో ఉద్యోగస్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారస్థులు, వృత్తి దారులు, చిన్నా పెద్దా తారతమ్యం లేకండా ఆడి పాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మ ణులు కుటుంబ సమేతంగా తరలి వచ్చి విజయవంతం చేసినందుకు సంతోషంగా ఉందని, ఆధ్యాత్మికత, ఆహ్లాదం, ఐక్యమత్యంగా ఉండటం వలన ఈ కార్యక్రమం విజయవం తం అయిందన్నారు. ఈ సంవత్స రం మొదలుకొని ప్రతి సంవత్సరం జరిగే వనమహోత్సవాలు నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి వేదికవ్వా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సంఘం నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీశ్, సంఘం జిల్లా అధ్యక్షులు నంద్యాల నర్సింహారావు, జిల్లా సెక్రటరీ రావులపాటి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిపాక బాబురావు, కుదురుపాటి వెంకటే శ్వరరావు, దుర్గయ్య, చాగంటిపాటి వాసు, సూత్రపు రాంబాబు, రాచమ ళ్ళ అభి, గుండ్లపల్లి శ్రీనివాస్, నగర ప్రధాన కార్యదర్శి సురభి సైదులు, నగర గౌరవ అధ్యక్షులు నంద్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## రైతులను అన్ని విధాల మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్





- కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమాను రాష్ట్రంలో ప్రవేశ పెట్టకుండా రైతులను అరిగోస పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం
- నల్లగొండ జిల్లా కలెక్టరేట్ వద్ద రైతు దీక్షకు ఏలేటి సంఘీభావం

**నిర్మల్ ప్రతినిధి, (హైద్రాబాద్)నవంబర్18.(నినాదం):** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ వద్ద బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 24 గంటల పాటు చేపట్టిన రైతు నిరాహార దీక్ష కార్యక్రమానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం నిరాహార దీక్ష చేస్తున్న నాయకులతో దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను తుంగలో తొక్కి రైతులను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నకలకు ముందు వరంగల్ డిక్లరేషన్ లో చేసిన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు . రైతులు కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో చేతికి రాకుండా పోవడం బాధాకరం అన్నారు. పంట నష్ట పోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాగో నష్ట పరిహారం ఇవ్వడంలేదని, కనీసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన అమలుపరిస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఫసల్ బీమా యోజనను రాష్ట్రం లో అమలు పరచకుండా రైతులను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. పంట కొనుగోలులో కూడా తప్ప తరుగు పేరిట సంచికి 2 నుంచి 3 కిలోలు దాదాపు క్వింటాల్ కు 7 కిలోల మేర అంటే ఈ రాష్ట్రంలో కొనుగోలు చేసే ధాన్యంలో 7% పైగా తూకంలో కట్ చేసి సంవత్సరానికి 2800 కోట్ల భారీ కుంభకోణం సివిల్ సప్లై శాఖలో చేస్తున్నారని దుయ్యబట్టారు. మరి ఈ డబ్బు ఎవరి ఖాతాలోకి వెళ్తున్నాయి సమాధానం చెప్పాలన్నారు. రైతు సంఘాల లెక్కల ప్రకారం దాదాపు 10 లక్షల ఎకరాల పంట నష్టం జరిగిందని చెప్తున్నారు. 5 లక్షల ఎకరాలకైనా పంట నష్ట పరిహారం ఇస్తారనుకుంటే, కేవలం 1 లక్ష ఎకరాల్లో పంట నష్టం జరిగిందని మంత్రి చేస్తున్నారు. అది కూడా కేవలం ఎకరానికి 10 వేలు ఇస్తామంటూ మభ్యపెడుతున్నారు. ఎకరానికి పెట్టుబడి 30 నుండి 40 వేలు ఐతే కనీసం పెట్టుబడి సాయం చేయకుండా ఎగ్గొట్టి, ఇప్పుడు నష్ట పరిహారం సైతం 10వేలు ఇస్తామంటూ రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక సీజన్ రైతు బంధు ఎగొట్టారు, రెండు సీజన్ ల బోనస్ ఎగ్గొట్టారు. వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు కేవలం సన్న వడ్లకు ఇస్తామంటూ ముఖ్యమంత్రి మాట మారుస్తున్నారని అన్నారు. బూటకపు మాటలు చెప్తూ ప్రజలను, రైతులను మోసం చేయాలని చూస్తున్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న రిజర్వేషన్ లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు . ఒక పక్క అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ విద్యార్థులను, ఉద్యోగులను, నిరుద్యోగులను మహిళలను ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. విద్యార్థులకు దాదాపు 10వేల కోట్ల ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా మోసం చేస్తున్నారని అన్నారు. మహిళలకు 2500 లు, విద్యార్థులకు స్కూటీ లు, నిరుద్యోగులకు భృతి, ఇలా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదని అన్నారు. ఉద్యమాల గడ్డ నల్గొండ మీద మొదలైన ఈ ఉద్యమం ప్రతీ జిల్లాకు విస్తరింప జేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లాకు చెందిన పలువురు ఇతర పార్టీల నాయకులు మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీ చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి గారు, చెల్లా శ్రీలత రెడ్డి, జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ప్రపంచ దేశానికే లంబాడ ఆదర్శం



**మహేశ్వరం, నవంబర్ 18 (నినాదం):** ప్రపంచ దేశానికే లంబాడ ఆదర్శమని తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్యక్షులు వంకడోవత్ హనుమ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లంబాడీలు మహిళలు ప్రపంచ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా పూర్వకాలంలో కాళ్లు నడకతో నడిచిన వాటే ఈరోజు రైల్వే నిలయం చేపట్టాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా సంస్కృతి సాంప్రదాయంగా దుస్తులతో తన జీవన విధానాన్ని దినదిన అభివృద్ధికై విద్య వైద్య ఆరోగ్య అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని కొనియాడారు. మారుతున్న కాలం అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భాష వేష ఆధారణ పల్లె నుండి ఢిల్లీ వరకు లంబుడం అంటే ఒక్క నాందిగా గుర్తింపు పొందామన్నారు. ఒక సాంస్కృతిక లేదా సమాజ కార్యక్రమాన్ని సంగ్రహిస్తున్నట్లు కనిపిస్తోంది, బహుశా బంజారా సమాజానికి సంబంధించిన దుస్తులు మరియు "బంజారా ప్రేమ్" వాటర్‌మార్క్ కారణంగా ఇది ఉండవచ్చు. ఈ బృందం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియం ముందు పోజులిచ్చింది, ఇది ప్రముఖ సామాజిక సంస్కర్తతో సంబంధాన్ని సూచిస్తుంది. సాంప్రదాయ దుస్తులు మరియు ఆభరణాలు సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన వేడుక లేదా సమావేశాన్ని సూచిస్తున్నాయి. మీరు బంజారా సమాజం గురించి లేదా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాముఖ్యత గురించి మరింత తెలుసుకోగలుగుతున్నామాన్నారు. మహిళలు స్నేహితులు బంధువులు మిత్రులు కలిసి ప్రత్యేక అభినందనలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో పెద్దలు నాయకులు తదితరులు ఉన్నారు.

## జవహర్‌నగర్‌లో జరిగే బస్సు జాతాను జయప్రదం చేయండి

### సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్



**జవహర్ నగర్, నవంబర్ 18 (నినాదం):** ఈనెల 20వ తేదీన కార్పొరేషన్ పరిధిలో జరిగే బస్సు జాతాను జయప్రదం చేయాలని సిపిఐ మేడ్చల్ జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ తోటపల్లి శంకర్ కోరారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గిరిప్రసాద్ నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి కొండ సత్యం సాగర్ ఆధ్వర్యంలో గిరి ప్రసాద్ నగర్ సిపిఐ ఆఫీసులో మంగళవారం కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తోటపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలైన సందర్భంగా డిసెంబర్ 20వ తేదీన బస్సు జాతాను నిర్వహిస్తున్నామని ఆనాటి కార్మిక చట్టాల కోసం, కార్మికుల హక్కుల కోసం, కనీస వేతనాల అమలు కోసం, రైతులకు గిట్టుబాటు ధర కోసం, ఉపాధి హామీ చట్టం కోసం, సమాచార హక్కు చట్టం కోసం, అటవీ హక్కుల చట్టం కోసం, సబ్బండ వర్గాలకు అవసరమైన అనేక చట్టాలను సాధించడం కోసం జరిగిన అనేక పోరాటాలు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరగడం విధితమేనన్నారు. ఇప్పటికే ఎన్నో పార్టీలు పుట్టి కనుమరుగైనా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల నిర్వహిస్తూ ఇంకా నిలబడి ఉండడానికి ప్రధాన కారణం కార్మిక వర్గం బడుగు బలహీన వర్గాల సహకారమే అన్నారు. అందులో భాగంగానే ఈనెల 20వ తేదీన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఐ పార్టీ బస్సు జాత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మ, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలివుల్లా ఖాద్రి, డిజి నరేంద్ర ప్రసాద్, తెలంగాణ రైతు సంఘం కోశాధికారి రాష్ట్ర కళాకారులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నందున సబ్బండ వర్గాల ప్రజలు జవహర్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 12 గంటలకు చేరుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామల, లత, స్వరూప నాయక్, నిమ్మల నరసింహులు, కాప్రా మండల అధ్యక్షురాలు కోదాసు జయమ్మ, సిపిఐ మండల నాయకులు కురుమయ్య, సాగర్, నరసింహ, రాజు నాయక్, సూర్యం, మల్లిక, తదితరులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ కార్యాలయాల్లో సమాచార అధికారులు లేరా...?

- ఇక్కడ స.హ. చట్టం వర్తించదా..!



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 18 (నినాదం):** ఇక్కడ మూడు ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉన్నాయి.. ఇందులో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయలేదు.. మరి ఈ కార్యాలయాలకు స.హ.చట్టం వర్తిస్తుందా లేదా అనే సందేహం పలువురిలో వ్యక్తం అవుతుంది.. ఇది ఎక్కడో కాదు వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ సమీపంలో ఉంది. ఒకే కార్యాలయ సముదాయంలో క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయం, పంచాయతీరాజ్ వనపర్తి సబ్ డివిజన్ కార్యాలయం, పంచాయతీరాజ్ పెద్దమందడి సబ్ డివిజన్ కార్యాలయాలు ఉన్నాయి. ఈ మూడు కార్యాలయాలకు కూడా సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యాలయాలకు ప్రభుత్వం పనుల కోసం ఎన్ని నిధులు మంజూరు చేసింది, ఎక్కడెక్కడ పనులు జరుగుతున్నాయి, పనుల పురోగతి, నిధుల ఖర్చు, పనుల్లో నాణ్యత తదితర వివరాలు అడిగేందుకు ఈ కార్యాలయాల్లో స.హ.చట్టం అధికారులు ఎవరో తెలవక అయోమయ పరిస్థితి నెలకొంది. మూడు కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేసి అందులో ప్రజా సమాచార అధికారి, ప్రజా సహాయ సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు, హోదా, సెల్ నెంబర్లు రాయాల్సి ఉంది. కానీ ఈ అధికారులు ఈ కార్యాలయంలో జరుగుతున్న వివరాలు ఎవరికీ తెలువకూడదనా..? లేక స.హ.చట్టంపై నిర్లక్ష్యమా.. అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, ప్రజలు అడిగిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా ఇవ్వాలని, సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయొద్దని రాష్ట్ర సమాచార కమిషనర్లు ఆదేశించిన కొందరు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఈ కార్యాలయం పక్కనే పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం కూడా ఉంది. అయినా ఈ కార్యాలయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా ఈ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయించాలని జిల్లా కలెక్టర్ ను పలువురు కోరుతున్నారు.

